విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన

తేది.21-04-2017.

# హత్యకేసులో నలుగురు నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2011వ సంవత్సరంలో క్రైం.నెం. **151/2011** కేసులో నిందితులైన 1) మొపిదేవి ప్రసాద్ (30),2) వదుగు వీరాంజనేయులు (25), 3) నదకుదిటి గోవిదు (28), 4) బందారు కోటేస్వర రావు (25) లకు ఈ రోజు అనగా ది.21.04.2017న 5వ అదిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు (మహిళా కోర్టు) గారు నిందితులకు మొదటి ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష మరియు 100 రూపాయుల జరిమానా రెండవ ముద్దాయి నుండి నాలుగవ ముద్దాయి వరకు 10 వేల రూపాయుల జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. ది.21-04-2011వ తేది పాపినేని సురేష్ అను అతను తన భార్య కనిపించడం లేదు అని ఇబ్రహింపట్న పోలీసు స్టేషన్‌లో ఇచ్చిని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు, తురువాత మృతురాలి తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు ఇబ్రహింపట్న పోలీసువారు కొండపల్లి, వేంపాటి వారి వీధిలో ఒక ఇంటిలో మృతురాలు అయినటు వంటి పాపినేని రాధికా (30) మరియు మొదటి ముద్దాయి అయిన మొపిదేవి ప్రసాద్‌లు ఒక రూమ్ అద్దెకు తీసుకుని అక్రమ సంబంధం సాగించుచున్న నేపధ్యంలో ఈమెను వదిలించుకోవలెనే ఉద్దేశంతో మిగిలిన ముద్దాయిల సహకారంతో ఆమెను పీక పిసికి చంపివేసి ఆమె వంటి పైన ఉన్నటువంటి బంగారు వస్తువులు, కాళ్ళ పటీలు దొంగిలించుకుని ఎవ్వరికీ అనుమానం రాకుండా ఇంటికి తాళంవేసి అక్కడినుండి పారిపోయినారు. ది.24-04-2011వ తుది హత్యకేసుగా నమొదుచేసి ముద్దాయిలు అయిన 1) మొపిదేవి ప్రసాద్ (30),2) వదుగు వీరాంజనేయులు (25), 3) నదకుదిటి గోవిదు (28), 4) బందారు కోటేస్వర రావు (25) లను అరెస్టు చేసి వారి వద్ద బంగారు వస్తువులు స్వాధీనం చేసుకొనడమైనది. 5వ అదిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు (మహిళా కోర్టు) వారు 17 మంది సాక్షులను విచారించి ముద్దాయిలపై నేరం రుజువైనందున నలుగురు ముద్దాయిలకు జైలు శిక్ష మరియు జరిమానా విధించడమైనది. ఎ.పి.పి. గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారి అద్వర్యంలో కేసు విచారణ జరిగింది.

నిందితులు 1) మొపిదేవి ప్రసాద్ (30),2) వదుగు వీరాంజనేయులు (25), 3) నదకుదిటి గోవిదు (28), 4) బందారు కోటేస్వర రావు (25) లకు ఈ రోజు అనగా ది.21.04.2017న 5వ అదిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు (మహిళా కోర్టు) గారు నిందితులకు మొదటి ముద్దాయికి జీవిత ఖైదు శిక్ష మరియు 100 రూపాయుల జరిమానా రెండవ ముద్దాయి నుండి నాలుగవ ముద్దాయి వరకు 10 వేల రూపాయుల జరిమానా విధించడం జరిగింది.

---xx---

Scanned by CamScanner